క్లుప్తంగా

విద్యార్థినికి సన్మానం



పెబ్బేరు రూరల్: మండల కేంద్రంలోని మాంటిస్సోరిప్లేవే స్కూల్‌లో పదో తరగతి చదువుతున్న విద్యార్థిని నందిని జిల్లా స్థాయి కబడ్డీ పోటీలో ప్రతిభ కనబరిచి రాష్ట్రస్థాయికి ఎంపికైందని పాఠశాల డైరెక్టర్ రాజేందర్‌గౌడ్ తెలిపారు. విద్యార్థిని రాష్ట్రస్థాయికి ఎంపికకావడం ఎంతో గర్వించదగ విషయమన్నారు. ఈసందర్భంగా విద్యార్థినిని బుధవారం పాఠశాలలో శాలువా, పూలమాలతో సన్మానించారు. కార్యక్రమంలో పీఈటీ మహేష్, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

రక్తదానం చేయడం సామాజిక బాధ్యత



వనపర్తి టౌన్: యువత ప్రతి ఒక్కరూ రక్తదానం చేయడం అలవాటుగా మార్చుకోవాలని, రక్తదానం చేయడంతో ఆరోగ్యంగా ఉంటారని టౌన్ ఎస్‌ఐ యుగంధర్ అన్నారు. బుధవారం సోయినాల శ్రీనివాసులు వర్ధంతి సందర్భంగా ఆయన కుమార్తె ఉమ, రాఘవ యువశక్తి ఫౌండేషన్ ఆధ్వర్యంలో స్వచ్ఛందంగా రక్తదానం చేశారు. ఈ మేరకు వారిని ఎస్‌ఐ అభినందించారు. కార్యక్రమంలో యువశక్తి ఫౌండేషన్ వ్యవస్థాపక అధ్యక్షుడు కాగితాల మధు, రాష్ట్ర అధ్యక్షుడు నవీన్, చైర్మన్ సాయితేజ, వైస్ ప్రెసిడెంట్ ఆంజనేయులు, కళ్యాణి, లలిత తదితరులు పాల్గొన్నారు.

టీఎస్ యూటీఎఫ్ క్యాలెండర్ ఆవిష్కరణ



పాన్‌గల్: తెలంగాణ ఐక్య ఉపాధ్యాయ సంఘం (యూటీఎఫ్) 2024 క్యాలెండర్‌ను మండల కేంద్రంలోని బాలుర ఉన్నత పాఠశాల ఆవరణలో సంఘం జిల్లా కార్యదర్శి లక్ష్మణ్‌గౌడ్, మురళీ, మండల ప్రధాన కార్యదర్శి శంకర్‌నాయక్ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారం, సంఘం బలోపేతానికి కృషి చేయనున్నట్లు వారు పేర్కొన్నారు. కార్యక్రమంలో పాఠశాల ఇన్‌చార్జ్ హెచ్‌ఎం రాజవర్ధన్ చారి, నాయకులు రాము, గోవింద్, ఉపాధ్యాయ బృందం పాల్గొన్నారు.

సామర్థ్యాలు పెంచేలా బోధన



పాన్‌గల్: ఉపాధ్యాయులు సమయపాలన పాటిస్తూ విద్యార్థుల సామర్థ్యాలు పెంచేలా బోధన సాగించాలని ఎంఈఓ లక్ష్మణ్‌నాయక్ సూచించారు. బుధవారం మండలంలోని మాందాపూర్ ప్రాథమిక పాఠశాలను ఆయన ప్రార్థన సమయంలో సందర్శించారు. ఈ సందర్భంగా విద్యార్థులు, ఉపాధ్యాయుల హాజరు శాతం, సామర్థ్యాలు, మధ్యాహ్న భోజనం పరిశీలించారు. మెనూ ప్రకారం భోజనం నాణ్యతగా అందించేలా హెచ్‌ఎంలు భోజనాన్ని పరిశీలించాలని సూచించారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు సుచిత్ర, కల్పన పాల్గొన్నారు.

మసీదు భూమిని కాపాడండి



ఆత్మకూర్: కబ్జా కోరల నుంచి పీర్ల మసీదు భూమిని కాపాడాలని కోరుతూ మక్తల్ ఎమ్మెల్యే వాకిటి శ్రీహరికి స్థానికులు వినతి పత్రం అందజేశారు. బుధవారం మూడో వార్డుకు చెందిన పీర్ల మసీదు నిర్వాహకులు గయాసుద్దీన్, వాకిటి పరశురాములు, పిట్టల శ్రీను, రాజు, నిరంజన్, ఖాజాపీర్ తదితరులు మక్తల్‌లో ఎమ్మెల్యేను కలిశారు. వినాయకనగర్‌లోని పీర్లమసీదుకు చెందిన ఇనాంభూమిలో తప్పుడు పత్రాలను సృష్టించి మున్సిపాలిటీలో నిర్మాణ అనుమతులను అక్రమంగా తీసుకున్నారని వివరించారు. అక్రమార్కులపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని కోరారు. ఈసందర్భంగా పూర్తి న్యాయం చేస్తానని ఎమ్మెల్యే హామీనిచ్చినట్లు వారు తెలిపారు.

అర్హులందరికీ సంక్షేమ పథకాలు



పిన్నంచర్లలో దరఖాస్తులు స్వీకరిస్తున్న ఎంపీపీ, అధికారులు

ఆత్మకూర్: రాష్ట్ర ప్రభుత్వం ఆరు గ్యారంటీల అమలులో భాగంగా నిర్వహిస్తున్న ప్రజాపాలన కార్యక్రమాన్ని అర్హులందరూ సద్వినియోగం చేసుకోవాలని ఎంపీపీ బంగారు శ్రీనివాసులు, చైర్‌పర్సన్ గాయత్రి, సర్పంచ్‌లు లక్ష్మీమచ్చేందర్, మహిమూద అన్నారు. బుధవారం ప్రజాపాలనలో భాగంగా మున్సిపాలిటీలో 733 దరఖాస్తులు, పిన్నంచర్లలో 707, జూరాలలో 850 దరఖాస్తులను స్వీకరించారు. కార్యక్రమంలో మండల ప్రత్యేకాధికారి సుబ్బారెడ్డి, తహసీల్దార్ రాజు, ఎంపీడీఓ వెంకటేశ్వర్లు, కమిషనర్ నాగరాజు, ఎస్‌ఐ నరేందర్ తదితరులు పాల్గొన్నారు.

యువకుల సహకారం..

ప్రజాపాలన దరఖాస్తులను పూరించేందుకు పిన్నంచర్లలో యువకులు గ్రామస్తులకు సహకారం అందించారు. ఉచితంగా ఆధార్‌కార్డుల జిరాక్సులు, ఆహార భద్రత కార్డు అందించి, పత్రాలను రాసి అందించారు. కార్యక్రమంలో హరీష్‌గౌడ్, ఖాజన్న, జగన్, అంజి, దర్శన్‌గౌడ్, అశోక్‌నంద, హరీష్, అశోక్, రాజు తదితరులు ఉన్నారు.

కొత్తకోట: మున్సిపాలిటీలోని 15వార్డుల్లో ప్రజాపాలన దరఖాస్తులు స్వీకరిస్తున్నట్లు కమిషనర్ శ్రీనివాసులు తెలిపారు. ఇప్పటి వరకు 5,336 దరఖాస్తులు వచ్చాయన్నారు.

అమరచింత: మండలంలోని మిట్టనందిమళ్ల, నాగల్‌కడ్మూర్ గ్రామాల్లో బుధవారం ప్రజాపాలన కార్యక్రమాలను నిర్వహించినట్లు మండల స్పెషల్ ఆఫీసర్ స్వరణ్‌సింగ్ తెలిపారు. మిట్టనందిమళ్లలో 207, నాగల్‌కడ్మూర్‌లో 541 మంది దరఖాస్తు పత్రాలు అందించారు. కార్యక్రమంలో తహసీల్దార్ చాంద్‌పాషా, ఎంపీడీఓ జ్యోతి, ఎంపీఓ నరసింహులు తదితరులు పాల్గొన్నారు.

మున్సిపాలిటీలో సౌకర్యాలు నిల్

పట్టణంలోని ఆయా వార్డుల్లో ఏర్పాటు చేసిన ప్రజాపాలన కౌంటర్ల వద్ద కనీస సౌకర్యాలు కరువయ్యాయని సిబ్బంది తెలిపారు. మౌళిక వసతులు కల్పిస్తేనే విధులు నిర్వహిస్తామని ఆందోళన వ్యక్తం చేశారు. దీంతో కమిషనర్ మహ్మద్‌ఖాజా స్పందిస్తూ వసతుల కల్పనకు చర్యలు తీసుకుంటామన్నారు.

పాన్‌గల్: ప్రజాపాలనకు సంబంధించి మండల కేంద్రంలో 953, మల్లాయిపల్లిలో 237, మాందాపూర్‌లో 716 దరఖాస్తులు కలిపి మొత్తం 1,906 దరఖాస్తులు వచ్చాయని అధికారులు పేర్కొన్నారు. దరఖాస్తులు స్వీకరణ ఈనెల 6వ తేదీ వరకు కొనసాగుతుందని ప్రజలు ఆందోళన చెందొద్దని ఎంపీపీ మామిళ్లపల్లి శ్రీధర్‌రెడ్డి, జెడ్పీటీసీ లక్ష్మి తెలిపారు. కార్యక్రమంలో తహసీల్దార్ రాంబాయి, ఇన్‌చార్జ్ ఎంపీడీఓ రఘురాములు, ఏపీఓ కుర్మయ్య, ఎంఈఓ లక్ష్మణ్‌నాయక్, సర్పంచ్‌లు గోపాల్‌రెడ్డి, జయకళ, జయరాములుసాగర్, ఎంపీటీసీలు హైమావతి, రమాదేవి తదితరులు పాల్గొన్నారు.

మదనాపురం: అర్హులైన ప్రతి ఒక్కరికీ ప్రభుత్వ పథకాలు అందుతాయని మండల ప్రత్యేక అధికారి, ఎస్సీ కార్పొరేషన్ ఈడీ మల్లికార్జున్ తెలిపారు. మండలంలోని దుప్పల్లిలో ప్రజాపాలన కార్యక్రమంలో భాగంగా ఆయన దరఖాస్తులు స్వీకరించారు. కార్యక్రమంలో సర్పంచ్ శివకుమార్, ఉప సర్పంచ్ మణివర్ధన్, మహదేవన్‌గౌడ్, శేఖర్, నజీర్, లక్ష్మీకాంతరెడ్డి, చీర్ల లక్ష్మయ్య, రాజవర్ధన్‌రెడ్డి, రాజు, ఎంపీడీఓ నాగేంద్రం తదితరులు పాల్గొన్నారు.

పెబ్బేరు రూరల్: వనపర్తి, పెబ్బేరు, శ్రీరంగాపురం మండలాల్లో ప్రజాపాలన కార్యక్రమాన్ని నాయకులు ప్రారంభించారు. వనపర్తి మండలంలోని కిష్టగిరి, అంజనగిరి, చిట్యాలలో కలిపి 1,075, పెబ్బేరు మండలంలోని రంగాపురం, వై.శాఖాపూర్ 2,207, శ్రీరంగాపురం పట్టణ కేంద్రంలో 1,469 దరఖాస్తులు వచ్చాయని ఎంపీడీఓలు తెలిపారు. కార్యక్రమంలో ఎంపీడీఓలు ప్రవీణ్‌కుమార్, ప్రసన్నకుమారి, సుదర్శన్, తహసీల్దార్లు మురళీగౌడ్, లక్ష్మి, యాదగిరి పాల్గొన్నారు.

ఖిల్లాఘనపురం: మండలంలోని సోళీపురం, మానాజీపేట, ఖిల్లాఘనపురం గ్రామాల్లో ప్రజాపాలన గ్రామసభలు నిర్వహించారు. సోళీపురంలో నిర్వహించిన కార్యక్రమానికి హాజరైన డీఆర్‌డీఓ నర్సింహులు దరఖాస్తు స్వీకరణ కార్యక్రమాన్ని పరిశీలించారు. మూడు గ్రామాల్లో బుధవారం ఒక్క రోజే 2,809 దరఖాస్తులు వచ్చాయని ఎంపీడీఓ విజయ్ కుమార్ తెలిపారు.



పాన్‌గల్‌లో..



శ్రీరంగాపురంలో..



దుప్పల్లిలో..

ఎమ్మార్పీఎస్ బలోపేతానికి కృషి



పాన్‌గల్: మండల ఎమ్మార్పీఎస్ నూతన కమిటీని సంఘం జిల్లా నాయకుల ఆధ్వర్యంలో బుధవారం ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. మండల అధ్యక్షుడిగా పెరుమాళ్ల రామకృష్ణ, ఉపాధ్యక్షులుగా పుట్టపాక కృష్ణ, గద్దం వెంకటేష్, రాములు, ప్రధాన కార్యదర్శులుగా గంధం మహేష్, గజ్జల నర్సింహ, సలహాదారులుగా భారీమావులు, పెరుమాళ్ల బాలయ్య కార్యదర్శులుగా ఎర్రం సిద్ధు, జూటుకూరు కుర్మయ్య, ప్రచార కార్యదర్శులుగా మధు, రాజు, కోశాధికారిగా శ్రీరాములును ఎన్నుకున్నట్లు వారు పేర్కొన్నారు. నూతన కమిటీ సంఘం బలోపేతం కోసం పనిచేయాలన్నారు. కార్యక్రమంలో జిల్లా ఎమ్మార్పీఎస్ అధ్యక్షుడు కొమ్ము చెన్నకేశవులు, జిల్లా ఇన్‌చార్జ్ గంధం లక్ష్మయ్య, సమన్వయకర్త గంధం గట్టయ్య, నర్సింహ తదితరులు పాల్గొన్నారు.

బాధితులకు ఎల్‌ఓసీ అందజేత

అమరచింత: ఆత్మకూర్ మండలంలోని బాలకిష్టాపూర్‌కు చెందిన ఈశ్వర్‌నాయక్ కొంతకాలంగా అనారోగ్యంతో బాధపడుతుండటంతో మెరుగైన చికిత్స కోసం రూ.1.25లక్షల ఎల్‌ఓసీని ఎమ్మెల్యే వాకిటి శ్రీహరి బాధిత కుటుంబ సభ్యులకు అందించారు. ఆర్థిక పరిస్థితి బాగోలేక కాలి ఆపరేషన్ కోసం ఇబ్బందులు పడుతున్న ఈశ్వర్‌నాయక్ పరిస్థితిని తెలుసుకొన్న ఎమ్మెల్యే ఆస్పత్రి అవసరాల కోసం సీఎంఆర్‌ఎఫ్ ఎల్‌ఓసీని మంజూరు చేయించినట్లు టీపీసీసీ అధికార ప్రతినిధి కేశం నాగరాజ్‌గౌడ్ తెలిపారు. కార్యక్రమంలో అనిత, మహేందర్‌రెడ్డి, అరుణ్‌కుమార్, గంగియానాయక్, రహ్మతుల్లా తదితరులు పాల్గొన్నారు.

ప్రభుత్వ పాఠశాలల్లో మెరుగైన విద్య



దావాజిపల్లితండాలో బడిఈడు పిల్లల సర్వేలో సీఆర్పీలు



గుటిపల్లిలో..

ఆత్మకూర్: ప్రభుత్వ పాఠశాలల్లో మెరుగైన విద్య అందిస్తున్నామని, మధ్యలో చదువు మానేసిన పిల్లలను బడులకు పంపాలని ఎంఈఓ భాస్కర్‌సింగ్ అన్నారు. బుధవారం మండలంలోని గ్రామాల్లో బడిబయట పిల్లల సర్వే నిర్వహించారు. ఈసందర్భంగా సీఆర్పీ సౌమ్యరాణి ఇంటింటికీ వెళ్లి వివరాలు సేకరించారు. అనంతరం గుంటిపల్లిలో హెచ్‌ఎం ఉమాశంకర్ ఆధ్వర్యంలో బడిబయటి పిల్లలను పాఠశాలలో చేర్పించారు.

పాన్‌గల్: బడిఈడు కలిగిన పిల్లలను పనులకు కాకుండా బడులకు పంపించాలని సీఆర్పీలు గోవింద్‌నాయక్, రమాదేవి, సంతోష్ అన్నారు. బడిఈడు పిల్లల ఇంటింటి సర్వేలో భాగంగా బుధవారం మండలంలోని దావాజిపల్లితండాలో ఇంటింటి సర్వే నిర్వహించారు. తండాలో బడిమానేసి ఇంటి పనులు చేస్తున్న విద్యార్థుల వివరాలను తెలుసుకొని వారి ఇళ్లకు వెళ్లి విద్య యొక్క ప్రాధాన్యత వివరించారు. ప్రభుత్వ పాఠశాలల్లో ప్రభుత్వం ఉచితంగా పుస్తకాలు, యూనిఫాం, మధ్యాహ్న భోజనం, మెరుగైన విద్య అందిస్తున్నట్లు తెలిపారు. బడిఈడు కలిగిన పిల్లలచే పనులు చేయించడం నేరమని, చదువుకోవడం వారి హక్కు అని పేర్కొన్నారు. కార్యక్రమంలో సీఆర్పీలు భార్గవి పాల్గొన్నారు.

మొక్కజొన్న పంటలో కత్తెర పురుగు



జొన్న పంటను పరిశీలిస్తున్న కేవీకే శాస్త్రవేత్త రాజేందర్‌రెడ్డి, ఏఓ అనిల్‌కుమార్

గోపాల్‌పేట: రేవల్లి మండలంలో మొక్కజొన్న పంటలో కత్తెర పురుగు గుర్తించామని కేవీకే శాస్త్రవేత్త రాజేందర్‌రెడ్డి అన్నారు. బుధవారం ఆయన స్థానిక వ్యవసాయాధికారి అనిల్‌కుమార్‌తో కలిసి రేవల్లి మండలంలోని చెన్నారంలో పర్యటించారు. ఈ సందర్భంగా ఆయన కత్తెర పురుగు నివారణకు తీసుకోవాల్సిన జాగ్రత్తలను వివరించారు. గొంగళి పురుగు ముఖంపై తిరగబడిన వై ఆకారంలో తెల్లని చారను కలిగి ఉంటుందన్నారు. గొంగళి పురుగు ఉదర భాగంలో ఆఖరి ఖండితంపై నల్లటి నాలుగు చుక్కల ఉంటాయని, నివారణకు జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. కార్యక్రమంలో స్థానిక వ్యవసాయ అధికారులు, రైతులు పాల్గొన్నారు.

ఆర్థికసాయం అందజేత



బాధిత కుటుంబానికి ఆర్థికసాయం అందజేస్తున్న కాంగ్రెస్ నాయకులు

కొత్తకోట రూరల్: పట్టణ కేంద్రానికి చెందిన మౌలాలి కొంతకాలంగా పూసల వ్యాపారం చేస్తూ కుటుంబాన్ని పోషిస్తుండేవాడు. వ్యాపారంలో భాగంగా రెండు రోజుల క్రితం నాగర్‌కర్నూల్ వెళ్లాడు. సమీపంలో గల చెరువులో ప్రమాదవశాత్తు పడి మృతి చెందాడు. స్థానిక కాంగ్రెస్ నాయకులు విషయాన్ని ఎమ్మెల్యే జి.మధుసూదన్‌రెడ్డి దృష్టికి తీసుకెళ్లడంతో వెంటనే స్పందించిన ఎమ్మెల్యే తక్షణ సాయం కింద రూ.5వేలు ఆర్థిక సహాయం అందజేయాలని సూచించారు. బుధవారం కాంగ్రెస్ నాయకులు బాధిత కుటుంబ సభ్యులను పరామర్శించి రూ.5వేలు ఆర్థికసాయం అందజేశారు. కార్యక్రమంలో టీపీసీసీ ఎస్సీసెల్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పి.ప్రశాంత్, కృష్ణారెడ్డి, పీజే బాబు, గొల్లబాబు, నరేందర్‌రెడ్డి, శ్రీనివాస్‌రెడ్డి, లతీఫ్, రాములుయాదవ్, సంద వెంకటేష్, సాయిలుయాదవ్ తదితరులు ఉన్నారు.

అయోధ్య రామయ్య అక్షింతలు పంపిణీ



పిన్నంచర్లలో అక్షింతల ఊరేగింపు

ఆత్మకూర్: అయోధ్యలో నూతన రామమందిర ప్రారంభోత్సవం సందర్భంగా శ్రీరామచంద్ర ప్రభువు విగ్రహ ప్రతిష్ఠాపన సందర్భంగా ప్రతి ఇంట్లో దీపాలు వెలిగించి పండుగను జరుపుకోవాలని నాయకులు కోరారు. బుధవారం రామమందిర ట్రస్ట్ పంపిన అక్షింతలు పట్టణంలోని నేతాజీనగర్‌లోని ఆంజనేయస్వామి ఆలయంలో ప్రత్యేక పూజల అనంతరం పట్టణ పురవీధుల గుండా ఊరేగింపు నిర్వహించి అక్షింతలను పంచిపెట్టారు. 2024 జనవరి 22న ఆయోధ్యలో విగ్రహ ప్రతిష్ఠాపన జరిగే సందర్భంగా ఇళ్లల్లో పూజలు నిర్వహించేందుకు అక్షింతలను అందజేస్తున్నట్లు వీహెచ్‌పీ, ఆర్‌ఎస్‌ఎస్ నాయకులు అశ్విన్‌కుమార్, తమ్మలి విజయ్, మాస్టర్‌బాలు, మ్యాడం శ్రీను, నర్సింహారెడ్డి తెలిపారు. కార్యక్రమంలో కొండాపురం రాము, కిషోర్, వెంకటేష్, లింగన్న, బాలకృష్ణ, బాలు, గాడిశేషు, రఘుయాదవ్ ఉన్నారు.

పిన్నంచర్లలో ఊరేగింపు..

శ్రీరాములవారి అక్షింతలను పిన్నంచర్లలో అభయంజనేయస్వామి ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించి భాజభజంత్రీల మధ్య తలపై పెట్టుకుని ఊరేగింపు నిర్వహిచారు. అనంతరం ఇంటింటికీ వెళ్లి అక్షింతలను పంపిణీ చేశారు. కార్యక్రమంలో సర్పంచ్ లక్ష్మిమచ్చేందర్, ఉపసర్పంచ్ మాసన్న, ఎన్‌ఆర్‌ఐ చంద్రశేఖర్‌రెడ్డి, నిర్వాహకులు భరత్‌సింహారెడ్డి, అశోక్‌యాదవ్, బ్రహ్మయ్య, నారాయణ్‌రెడ్డి, జగన్, శివశంకర్, గ్రామస్తులు ఉన్నారు.

పాన్‌గల్: అయోధ్యలో శ్రీరామ జన్మభూమి తీర్థక్షేత్ర (ట్రస్టు) ఆధ్వర్యంలో పూజించిన అక్షింతలను బుధవారం మండల కేంద్రంలోని శివాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించి ఊరేగింపు నిర్వహించి ఇంటింటికీ పంచి పెట్టారు. అయోధ్య నుంచి వచ్చిన అక్షింతలను తీర్థ క్షేత్ర కరపత్రం ప్రతి హిందువుల ఇంటికి చేరుస్తామని బీజేపీ నాయకులు పేర్కొన్నారు. కార్యక్రమంలో ఎంపీపీ మామిళ్లపల్లి శ్రీధర్‌రెడ్డి, ఎంపీటీసీ సభ్యులు హైమావతి, రాంరెడ్డి, నరేష్‌రెడ్డి, రాముయాదవ్, బ్రహ్మయ్య, పరుశరాముడు, రాఘవేందర్‌గౌడ్, వెంకటస్వామి, అంజి, రవి, వేణు, మహేష్ పాల్గొన్నారు.

సావిత్రిబాయిపూలే స్ఫూర్తితో ఎదగాలి

వనపర్తి టౌన్: విద్యార్థినులు, మహిళలు, ఉపాధ్యాయులు సావిత్రి బాయి పూలే స్ఫూర్తితో ఎదగాలని ప్రజావాగ్గేయకారుడు రాజారామ్‌ప్రకాశ్ అన్నారు. బుధవారం సావిత్రిబాయి పూలే జయంతిని పురస్కరించుకొని టీజేఏసీ ఆధ్వర్యంలో జిల్లా కేంద్రంలోని పాలిటెక్నిక్ కళాశాల ఆవరణలో ఆమె చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అదే విధంగా స్థానిక ప్రభుత్వ బాలికల పాఠశాల, స్కాలర్స్ జూనియర్ కళాశాలలో పూలే జయంతిని ఘనంగా నిర్వహించారు. కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ పలుస రమేష్‌గౌడ్, స్కాలర్స్ జూనియర్ కళాశాల డైరెక్టర్లు జగదీశ్వర్, వరప్రసాద్, కవి బుర్రోజు గిరిరాజాచారి, బాలస్వామి నాయుడు, మండ్ల దేవన్న నాయుడు, గంధం నాగరాజు, బాలేమియా పాల్గొన్నారు.

పాన్‌గల్: మండల కేంద్రంతో పాటు దావాజిపల్లిలో సావిత్రిబాయి చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో సర్పంచ్ వెంకటయ్యయాదవ్ తదితరులు పాల్గొన్నారు.

అమరచింత: కేవీపీఎస్ ఆధ్వర్యంలో సావిత్రిబాయి పూలే చిత్రపటానికి పూల మాలలు వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో శ్యాంసుందర్, అజయ్, బాలరాజు, బొగ్గు రఘు, రవి, గోపి, జాన్, నరసింహ తదితరులు పాల్గొన్నారు.

పెబ్బేరు రూరల్: వనపర్తి, పెబ్బేరు, శ్రీరంగాపురం మండలాల్లోని పాఠశాలలు, ప్రధాన చౌరస్తాలో సావిత్రి బాయి పూలే జయంతిని ఘనంగా నిర్వహించారు. శ్రీరంగాపురం మండల కేంద్రంలో బహుజన సమాజ్ పార్టీ ఆధ్వర్యంలో అంబేడ్కర్ చౌరస్తాలో, వనపర్తిలోని వెంగళరావు కాలనీలో చైతన్య మహిళా సంఘం ఆధ్వర్యంలో పూలే చిత్రపటానికి పూలమావేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో కన్వీనర్ అనిత, గూడెం ఎల్లస్వామి, గుడిసె ధర్మ, కొత్తసూగూరు హెచ్‌ఎం దయానంద్, సర్పంచ్ వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

ఆత్మకూర్: స్థానిక ప్రభుత్వ జూనియర్ కళాశాలలో సావిత్రిబాయిపూలే చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం ప్రభుత్వ ప్రిన్సిపాల్ రాజేశ్వర్‌రావు ఆధ్వర్యంలో మహిళా అధ్యాపకులను శాలువాలతో సత్కరించారు. కార్యక్రమంలో అధ్యాపకులు భాగ్యవర్ధన్‌రెడ్డి, టీజే విశ్వేశ్వర్, కురుమూర్తి, రాఘవేందర్‌రావు, విద్యార్థులు పాల్గొన్నారు.

ఖిల్లాఘనపురం: మండల కేంద్రంలోని బాలికల ఉన్నత పాఠశాల, అప్పారెడ్డిపల్లి ఉన్నత పాఠశాలల్లో బుధవారం సావిత్రిబాయి పూలే చిత్రపటాన్ని ఏర్పాటు చేసి పూలమాలలు వేశారు. ఖిల్లాఘనపురంలో నిర్వహించిన కార్యక్రమానికి జెడ్పీటీసీ సభ్యుడు సామ్యనాయక్, సర్పంచ్ వెంకటరమణ, కమ్మరి గోపి తదితరులు పాల్గొన్నారు.



వనపర్తిలోని బాలికల ఉన్నత పాఠశాలలో పూలే చిత్రపటానికి నివాళులర్పిస్తున్న ఉపాధ్యాయులు



ఆత్మకూర్‌లోని కళాశాలలో..



అప్పారెడ్డిపల్లిలో..

బీజేపీ పట్టణ కమిటీ ఎన్నిక

వనపర్తి టౌన్: బీజేపీ పట్టణ నూతన కమిటీలను బుధవారం ఎన్నుకున్నట్లు బీజేపీ పట్టణ అధ్యక్షుడు బచ్చు రాము పేర్కొన్నారు. ఈ మేరకు ఆయన మాట్లాడుతూ.. ప్రధాని మోదీ అమలు చేస్తున్న పథకాలు ప్రజల చెంతకు చేర్చేందుకు కమిటీ సభ్యులు కృషి చేస్తారని చెప్పారు. వచ్చే ఎంపీ ఎన్నికల్లో బీజేపీ గెలుపు కోసం కమిటీలు కీలకంగా వ్యవహరించాలని కోరారు. ప్రతి వార్డులో చేతివృత్తుల వారికి, 18 కులాల వారికి పీఎం విశ్వకర్మ లోక్ దరఖాస్తులు పెట్టించేలా కమిటీ సభ్యులు చూడాలన్నారు. ఈ మేరకు పట్టణ ఉపాధ్యక్షులుగా మోహన్‌సాగర్, పికిలి వెంకటేష్, రాము, అశ్విని గోవిందు, రాఘవేంద్రసాగర్, శివగౌడ్, పట్టణ కార్యదర్శులు శివ, శంకర్, గోవింద్‌ను నియమించినట్లు తెలిపారు. కార్యక్రమంలో రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు సబ్బిరెడ్డి వెంకట్‌రెడ్డి, రాష్ట్ర అధికార ప్రతినిధి శ్రీశైలం, జిల్లా ప్రధాన కార్యదర్శి సుగురు రాములు, రాయన్నసాగర్, పార్లమెంట్ అంసెంబ్లీ కోకన్వీనర్ ప్రవీణ్, పెద్దమారు రాము పాల్గొన్నారు.

కేసు నమోదు

ఖిల్లాఘనపురం: హిందువుల ఆరాధ్య దైవమైన శ్రీరాముడిపై అసభ్యకర పోస్టులు పెట్టిన వ్యక్తిపై బుధవారం కేసు నమోదు చేసినట్లు ఎస్‌ఐ శ్రీహరి తెలిపారు. మండల కేంద్రానికి చెందిన విక్రం మంగళవారం రాముల వారి గొప్పతనాన్ని చాటుతూ ఫేస్‌బుక్‌లో పోస్టు పెట్టాడు. ఎండీ ముస్తఫా అనే వ్యక్తి ఈ పోస్టుకు వ్యతిరేకంగా రాముడిని కించపరుస్తూ రాముల వారి తలను పంది ఆకారంలో, బూట్లు, మరుగుదొడ్ల కుండీలపై దేవతల బొమ్మల ఫొటోలు ఉండేలా పోస్టు చేశారు. ఈ విషయమై బుధవారం ఖిల్లాఘనపురం గ్రామానికి చెందిన చెరుక శ్రీనివాసులు ఆంజనేయస్వామి మాలధారులు, గ్రామస్తులతో కలిసి పోలీసులకు ఫిర్యాదు చేశారు. ఈ విషయమై కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్‌ఐ శ్రీహరి తెలిపారు.



కనులపండువగా అయ్యప్ప పడిపూజ



అయ్యప్ప స్వామి ఊరేగింపులో నృత్య ప్రదర్శనలో చిన్నారులు

అమరచింత: పట్టణంలోని అయ్యప్ప ఆలయ ఆవరణంలో బుధవారం భక్తిశ్రద్ధలతో అయ్యప్ప పడిపూజను కనులపండువగా నిర్వహించారు. అయ్యప్ప పల్లకీసేవా, కలశ సేవా కార్యక్రమాలు నిర్వహించారు. మక్తల్ ఎమ్మెల్యే వాకిటి శ్రీహరి అయ్యప్ప పల్లకిని మోశారు. మహబూబ్‌నగర్ జెడ్పీచైర్‌పర్సన్ స్వర్ణ సుధాకర్ కలశ పూజ చేశారు. టీపీసీసీ గీత కార్మిక సంఘం రాష్ట్ర చైర్మన్ కేశం నాగరాజ్‌గౌడ్ అన్నదానం చేయగా.. గురుస్వాములు మాకం నరసింహులు, గోపాల కృష్ణమూర్తి పూజా కార్యక్రమాలను ఘనంగా నిర్వహించారు. మహిళలు కుంకుమార్చనలో పాల్గొని అయ్యప్ప నామస్మరణ చేశారు. కార్యక్రమంలో బత్రెలక్క, శ్రీలన్‌గౌడ్, స్వాములు భాస్కర్, అంజన్‌గౌడ్, మేర్వరాజు, లచ్చన్నగౌడ్ తదితరులు పాల్గొన్నారు.



అయ్యప్ప పల్లకీ సేవలో ఎమ్మెల్యే వాకిటిశ్రీహరి, కేశం నాగరాజ్ గౌడ్



కలశం మోస్తున్న జెడ్పీ చైర్‌పర్సన్ స్వర్ణసుధాకర్ రెడ్డి

సమస్యలు పునరావృతం కారాదు

కోయిల్‌కొండ: మండల సర్వసభ్య సమావేశంలో ప్రజాప్రతినిధులు సభ దృష్టికి తీసుకవచ్చిన సమస్యలు వచ్చే సభలో పునరావృతం కాకుండా అధికారులు పరిష్కరించేలా చర్యలు చేపట్టాలని నారాయణపేట ఎమ్మెల్యే చిట్టెం పర్ణికారెడ్డి అన్నారు. బుధవారం మండల పరిషత్ కార్యాలయంలో నిర్వహించిన సర్వసభ్య సమావేశంలో ఎమ్మెల్యే హాజరయ్యారు. ఈసందర్భంగా సూరారం సర్పంచ్ కరుణాకర్‌రెడ్డి రైతుబంధు రైతులకు ఇవ్వకపోవడం, రుణమాఫీ చేయకపోవడంతో రైతులు గ్రామాల్లో తమను ప్రశ్నిస్తున్నారని సభ దృష్టికి తీసుకువచ్చారు. అదేవిధంగా రాంపూర్ ఎంపీటీసీ కిరణ్‌కుమార్ గ్రామంలో పాఠశాలలో ఉపాధ్యాయులు ఎప్పుడు వస్తారో, ఎప్పుడు వెళ్లిపోతారో తెలియడం లేదని, కనీసం 7వ తరగతి పిల్లలకు అక్షరాలు చదవడం రాలేదని సభలో వాపోయారు.